పిలుపు

"ఏ టి కార్డిక్ లేవండి చూద్దాం" ఎడమచేతిని నామెడకింద చేర్చి, మరో చేత్తో బాండేజి కట్టిన చేతిని పట్టుకుని తిన్నగా నన్ను కూర్చోబెట్టడానికి ప్రయత్నించింది డ్యూటీ నర్స్.

అతి సున్నితంగా ఉన్న ఆమె చేతి స్పర్శని అంతబాధలోనూ గుర్తిస్తూ, మోచేతిని పంచానికి నొక్కిపట్టి లేవజూస్తున్న వాణ్ణి వెనుపూస కలుక్కుమనుడంతో అలానే నాలిపోయాను వెనక్కి. తనుమేమే రెండుగా అయిపోయినట్టయింది వాడు.

"సారీ సిస్టర్! నేను లేవలేదు" అని అనాయాసకున్నాను. కాని ఎందుకో ఆ మాట నా నోటంట రాలేదు. చూస్తూ చూస్తూ ఆమెమొహాన్ని, 'సిస్టర్' అంటూ పిలవాలంటే ఆమెని నా మనస్సందుకు ఒప్పుకోవడం లేదు. ఆ సంబోధన లేకుండా ఆ వాక్యం చెప్పాలంటేనూ ఇబ్బందిగా ఉంది. మధ్యలోనే ప్రవాహాన్ని బలవంతాన కట్టేసినట్టనిపించింది. ఫలితంగా ఏ మాటా పలకలేదు నేను.

"ఇల్లాగయితే ఎల్లా? కాస్త తమా చుకుని లేవాలి. మందు తీసుకో వొద్దా" అంది నర్స్. ఆమె మాటల్లోనో మోస్తరు లాలన వినిపించింది. ఆమె కళ్లలో ఆప్యాయత కనిపించింది నాకు. జరిగిన అంత "పెద్ద ఏక్సిడెంట్"లోనూ నాకళ్ళు పోనందుకు తప్పకుండా అభినందించాల్సిందే — అందుకు కారకుణ్ణి. కాని ఆ కారకుడు వాన్ డ్రయివరా? స్వయంగా నేనా? అనే ఆనుమానమొచ్చి ఆ పని మానేశాను.

ఇంతలో తీగలాంటి తన శరీరంలోకి లేని పత్తువని తెచ్చుకుని వామిడి దయతో చేయూతనిచ్చింది నర్స్. ఆ ఆసందర్భంలో ఆ కొత్త స్పర్శతో నా బాధ నోక్కుకుని, నరాలు కూడగట్టుకుని కళ్ళు మూసుకుని, ఒక్క క్షణం నన్ను నేను మరిచి లేవగలిగాను కొంత ఎత్తుకి. ఈ లోపున తలవైపు మంచం బద్దీ బాదికి ఏటవాలుగా తగలడని కేర్చిండి ఆమె. ఆమె మోచేయి ఆధారంతో వెమ్మని కొంత వెక్కి లాగి తల గడమీద వాలిపోయాను నేను. వెల్లకిలా వాలి అవహనంగా పడుకున్నందువల్ల తిమ్మిరిగట్టుకు పోయిన కాళ్ళూ చేతులు ఇప్పుడాలసికిగా కదిలడంతో విపరీతంగా నొప్పెట్టి పొగాయి. అయినా తప్పదుగా. కదలడానికి నేను చేసిన ప్రయత్నంలో అయితే పొయాం చెయ్యగలిగింది గాని నర్స్ చేసుకునే బాధలో భాగం పంచుకోగలదా ఎంత దయుఉన్న ఆందగత్తయితే మాత్రం?

'నోరుతెరవండి' చెప్పముద్ద అంది స్వాలిన చేత్తో థెర్మామీటర్ ఉంచింది. నాలుక కిందకి నోరు బిగించి, బెలూన్ ఊదే పసిపిల్లానిలా — అందులోనూ ఆనిడముందు — అలా కిక్కురుమనకండా ఆదేదో నోక్షిను అనుభవిస్తూన్నట్టున్న అప్పటి నా మొహాన్ని నాకు నేనే చూసుకోవాలనిపించింది. మరి ఏదీ అద్దం? పోస్టుటల్లో పేషెంట్లకి తలా వో అద్దం ఇస్తే ఎంతబాగుణ్ణు? అనుకున్నాను. కళ్ళు రెవరెవలాడించి చూశాను. ఎదురుగా అద్దంలాంటి ఆమె చెక్కిలి. పూర్తి తెలుపు కాద. పన్నువు రంగరించిన పాల తెలుపు. అందులో చూసుకోనా నా మొహాన్ని?

నా వేపు చూసి నా నోటినుంచి థెర్మామీటర్ అందుకుంది ఆమె — శిక్షని రద్దుచేసిన దేవత!

'ఎస్ సర్' అంటూ నా వెనకనుంచి వచ్చి అప్పుడు కనిపించింది డాక్టర్ వెనకే ఈ నర్స్. రాత్రివేళ డ్యూటీకొచ్చిన నర్స్‌కి కొత్త పేషెంట్‌ని — నన్ను పరిచయం చేశారన్నమాట డాక్టర్!

వెళుతూన్న ఆమె వంకే దొంగచాటుగా చూశకు నా చాళ్ళు.

"నాకు అక్కి గురూ! పడుతూ పడుతూ ఆ పడేదేదో రాళ్ళు వెనాసే లారీ కింద పడకుండా అంబులెన్సు కింద పడ్డాన్. సచ్చు సలినికోసం వెళుతూ వెళుతూ ఇలాంటి నర్స్ చేత సేవలు చేయించుకోవానికొచ్చాన్. ఉండు. —రేపు నేనూ ఆదే అంబులెన్సు కింద పడతాను" నా అదృష్టాన్ని చూసి అసూయపడిన ఆ శర్మగాణ్ణి నిజంగానే మెచ్చుకున్నాను అంత బాధలోనూ.

"అమ్మమ్మో! అంత ఎన్నయ్యకు శర్మా! ఏ ముసలమ్మ డ్యూటీ వార్డ్‌లోనో ఫడేయ్ గ్రలు నిన్ను. నీ శ్రమంతా మియరో షేస్" శర్మగాడి భుజం నొక్కిపట్టి వాని ఉద్దేశాన్ని మార్చాడు మధుకుడు.

"ఒరేయ్ అప్పుడే ఎనిమిదైంది. అలస్యంగా వెళితే పుజ్జిగిన్నమే గతి మన కాలేజ్ హాస్టల్లో. పదండి పోదాం. రేపుదయం పొస్తాం" అన్నాడో కర్తవ్యోదేశకుడు.

అందరూ కదిలారు 'గుడ్‌నైట్' అంటూ.

"నీకేంలేరా. . ఆకలి దప్పులుండవు. నువ్వున్నది దేవలోకంలో '.. ఆ.. ఆ... కాదు... దేవత ఉన్న లోకంలో" నవ్వుతూ వెనిలో చెప్పి చిన్నగా కదిలాడు చివర సీను.

* * *

పక్క వార్డులోకెళ్ళిన నర్స్ తిరిగొచ్చింది. ఇప్పుడామె డే డ్యూటీలో ఉంది. ఆమె చేతిలో కాటన్. అయింట్‌మెంట్ వగైరా బాండేజీ వస్తువులున్నాయి.

అన్నిటినీ మంచం మీదుంచింది నర్స్. స్టూల్ దగ్గరికి లాక్కుని కూచుంది. బాండేజి మార్చాలని వచ్చింది ఆనిడ. తెలుసుకున్నామ్మ దుప్పటి తొలగిస్తానుకాలి మీద. ముందుకి వంగింది నర్స్. పైకట్టు విప్పింది. అప్పుడు అంటించిన ప్లాస్టర్ని పూడదియ్యడం మొదలెట్టింది. ఆ ప్లాస్టర్‌తో బాటుగా చర్మమే పూడి వచ్చేటట్టు అంతులేని బాధ. కళ్ళు మూసుకున్నాను.

'అమ్మో!' అరిచాను తట్టుకోలేక. నా కళ్ళవెంట నీళ్ళు తిరుగుతున్నాయి.

వెంటనే చేతిని వెనక్కి లాక్కుంది. ఆమె. ట్యూబ్‌లోంచి అయింట్‌మెంట్ తీసి ప్లాస్టర్‌కి పట్టించింది. మొత్తబడిన ప్లాస్టర్ని తిన్నగా తీస్తూ అంది. "ఏమిటి బ్రదర్! మరీ చిన్నడిలాగ, ఏడుస్తారా ఎవరైనా? ఓర్చుకోవద్దూ ఈ మాత్రం బాధని."

ఆప్యాయతకి తక్కువ లేదు ఆమె గొంతులోకాని.. ఆమె నోటినించి వచ్చిన 'బ్రదర్' అనేమాట చురుక్కున గుచ్చుకుంది నా మనస్సులో. బాధ క్షణంసేపు.

ప్లాస్టర్ పూడిపోయింది. బాధా మాసిపోయింది. దూదితో ముక్కిని అద్దుకుంది. ఆమె. కొత్త ప్లాస్టర్ అంటించింది. మునుపటలాగే డ్రెస్సింగ్ క్లాత్ చుట్టింది. బాండేజి పూర్తయ్యింది. లేచింది నర్స్.

"థాంక్యూ సిస్టర్! ఇప్పుడు బాధ లేదు" మనస్ఫూర్తిగా అనగలిగాను ఆమెతో ఆ మాట. ★



సమీక్ష

వేదనాలహరి (పద్య శతకం)

(రచన : గొట్టిముక్కల కృష్ణమూర్తి, వెల: రెండు రూపాయలు: బురుజుపేట, గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లా, వెంరూ. 2.)

ఇది పూర్తిగా ఆత్మాశ్రయ కవిత్వధోరణి. కవి స్వాతంత్ర్య సమరయోధుడు కావడం మూలాన, నాటి నిస్వార్థ ప్రజాసేవా పరాయణత్వానికీ, నేటి రాజకీయ తత్వానికీ మధ్యగల అంతరాన్ని ఎత్తి చూపుతూ, నిరసన తెలుపుతూ, నైరాశ్యంతో పాటు భక్తిభావనను జొప్పించిన వ్యథను సరాశక్తికి 'వేదనాలహరి'గా నివేదించుకున్నాడు.

చేసిన త్యాగానికి ప్రతిఫలం ఆశించడం సబబు కాదనుకున్నప్పుడు ఇంక ప్రశ్నేలేదు. కాని, మానవుడు తాను చేసిన త్యాగానికి కనీసం గుర్తింపయినా ఆశించడం పొరపాటంటే అది నితండవాదమే. ఆనాడు అష్టకష్టాలు అనుభవించి, సర్వప్రయత్నాలై దేశానికి స్వాతంత్ర్యంసమర్పించి పెట్టిన మహనీయులలో పొట్టగడవక ఇబ్బందులు పొందుతున్న వారు లోకంలో కోకొల్లలు. వారు ఆర్జించిపెట్టిన త్యాగఫలాన్ని కాస్త మరెవరో చేజిక్కించుకుని, రాబడీ, పలుకుబడీ అనుభవిస్తున్నారు, స్వాతంత్ర్య యోధుడికి బాధ కలగడంలో అసహజం లేదు.

శ్రీ కృష్ణమూర్తి ఏనాడో విడిచి పుచ్చిన కవితా ప్రక్రియను తిరిగి చేబూని లోకవృత్త విమర్శకు పూనుకోవడంలో ఆశ్చర్యం లేదు.

—వద్దిరాజు

* * *

వ్యాపార శాస్త్రం

నిర్వహణ వ్యాపార గణక శాస్త్రము ; రచయితలు : సి. ఎస్. ఆర్. మూర్తి, జి. ఎస్. శర్మ.

కళాశాలలో పాఠ్యాంశాలను తెలుగులో బోధించడం ప్రారంభించి నప్పటినుంచీ అనేక ఆంగ్ల పాఠ్య పుస్తకాలు తెలుగులోకి అనువదించారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఈ అనువాదాన్ని తెలుగు అకాడమీవారు చేపట్టినప్పటికీ అనువాద పుస్తకాలు దొరకడంలో చాలా సందర్భాలలో జాప్యం జరుగుతున్నది.

నిర్వహణ వ్యాపార గణక శాస్త్రం అనే కొత్త శాస్త్రం ఈ సంపత్సరంనుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయ బి. కాం. కోర్సులో ప్రవేశ పెట్టారు. కానీ ఈ శాస్త్రం మీద తెలుగులో పుస్తకం వెలువడలేదు. అకాడమీవారు ఈ ప్రయత్నంలో ఉన్నట్లు తెలుస్తోంది.

అయితే ఈతోటను తీర్చడానికి విద్యార్థుల సౌలభ్యం కోసం సులభశైలిలో ఈ మధ్యనే ఒక పుస్తకం వెలువడింది.

సి. ఎస్. ఆర్. మూర్తి, జి. ఎస్. శర్మ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. తమ బోధనానుభవాలతో వారు వ్రాసిన పుస్తకమిది. పుస్తకం చిన్నదే అయినా విద్యార్థులకు బాగా ఉపకరించే విషయాలన్నీ సమకూర్చారు.

వ్యాపార వ్యయ గణకశాస్త్రం కూడా ఉన్నత వ్యాపార గణక శాస్త్రంలో భాగం గాబట్టి దానికి సంబంధించిన అంశాలను కూడా పుస్తకంలో చర్చించారు.

కానీ తెలుగు పదజాలం వాడాలనే వీరి ఆకాంక్ష పుస్తకం చదివితే వ్యక్తమవుతుంది.

—లక్ష్మీపతి

* * *

"ముతాలియాక్యాం జేర్ కైసె"

రచయిత జియా ఉద్దీన్ అహమద్ పకబ్ ప్రచురణ ఇదారాసాజె ఆదబ్, హైదరాబాద్— 23.48 పుటలు పెద్ద అక్షరాలతో ఉర్దు వస్తాలీఖ్‌రాత.

ఏదో ఒక పుస్తకం చదవాలని, కాంహరణానికి చెత్తపుస్తకాలు చదవకూడదన్నీ, ఒక ఉద్దేశంతోనే పుస్తకం చదవాలని ప్రజల్లో దించినాడు రచయిత. శీర్షికకు న్యాయం చేకూర్చలేదు. రచయిత. ఉర్దు ఆకాడమీ ఈ ప్రచురణకు ధనసహాయం చేసినారు. వెల 3 రూపాయలు చాలా ఎక్కువ.

—వె. మా రా

సుభాషితరత్నావళి

న లంఘయే ద్యత్ప తంతం
న ప్రథా నేచ్ఛ వర్తతి,
న చోద కే నిరీక్షత
స్వం రూప మితి ధారణా

చెయకూడని పనులు కొన్ని పెద్దలు చెప్పారు. చేస్తే నీం-అని తర్కించే వాడి సమాధానం చెప్పలేం. కూడని పనులు చేయడం వల్ల పాపం, అనర్థం పెంపొందుతాయి. దూడ కట్టేసి ఉంటే, ఆ త్రాడును దాటిపోరాదు. వర్షం పడుతుంటే పనుగెళ్ళ కూడదు. నీళ్ళలో తన నీడ చూసుకోరాదు.

నేక్షతో ద్యంత మా దిత్యం
నాస్తం యంతం కదాచన,
నోప సృష్టం నపారిష్టం
న మధ్యం నభసో గతమ్.

ఉదయించేటప్పుడు, అస్తమించేటప్పుడు, గ్రహణం పట్టేటప్పుడు, నీళ్ళలో ప్రతిఫలించి నప్పుడు, మధ్యాహ్నం సరిగ్గా నడినెత్తి మీదికి వచ్చినప్పుడు మార్తండుడి వంక చూడరాదు.

—రెంటాల

ఫ్యాక్టంఫాస్

అన్నరకాల పంటలకు పనికివచ్చే ఎరువు

ఫ్యాక్ట్ ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కూర్ లిమిటెడ్,
సేలంలు ఆఫీసు: 11-5-460/2, రోడ్ నెం. 7, హైదరాబాద్-500004.

కందుకూరి రుద్రకవి ప్రత్యేకత జనరంజకత

శ్రీకృష్ణ దేవరాయల భువన విజయ సభాభవనంలోని అష్టదిగ్గజ కవులు ఎవరెవరు ఏ ఏ దిక్కుల కూర్చుంటే వారలా తెలియదు. కాని, కందుకూరి రుద్రకవి ఈకార్య పీఠంపై 12 సంవత్సరాలున్నాడని చాటువు వల్ల తెలియు వస్తోంది. కందుకూరి రుద్రకవి ప్రకాశం జిల్లా కందుకూరుకు సమీపంలోని చింతలపాలెంలో, 1480 ప్రాంతంలో జన్మించా . క్రీ. శ. 1518 ప్రాంతంలో రాయల భువన విజయ సభా ప్రవేశంచేసి ఈ చాటువు చాటువు వల్ల తెలియువస్తోంది.

రుద్రకవి పండితులున్నప్పటికీ చింతలపాలెంలో నివసిస్తున్నారు. రుద్రకవి 1560 వరకు జీవించి ఉంటాడు. ఇట్టటి రుద్రకవులున్నారంటారు కాని తగిన ఆధారాలు పరిశోధనలో దొరకలేదు. రుద్రకవి అనే మనుష్యులు పూరించడమేకాక, విరంచుకుశోపాఖ్యానమనే ప్రబంధాన్ని, సుగ్రీవ విజయమనే యక్షగానాన్ని, జనార్దనాష్టకాన్ని రచించాడు. విరంచుకుశోపాఖ్యానాన్ని క దుకూరిలోని సోమేశ్వరస్వామికి, సుగ్రీవ విజయం, జనార్దనాష్టకాలను జనార్దన స్వామికి అంకితం చేశాడు. బహుపదకీ శతకం, నరక జన మనోరంజనమను, ఇవని ఇతర రచనలు. ఇవి సంపూర్ణంగా లభించడం లేదు.

వేశ్యాలంపటుడై తిరిగికూడా పర వేశాని కరుణాకటాక్షలబ్ధిని పొందిన విరంచుకుని కథను చెప్పమని ధర్మశీలుడనే రాజు అడగగా, స్థలహులనే మునికథను చెప్పాడు. బహ్యాపల్యము పెంపొందు స్వామికి విన్నవించిలిని రుద్రకవి చెప్పుకొన్నా డాశ్చర్యమన ప్రసిద్ధంగా నడిచింది. విరంచుశోపాఖ్యాన కథను మనాలం కథపరిత్యాగరంలోని శింతాకరాలుని కథ అని డా. పల్లా దుర్గయ్యగారు పరిశోధించి తెలియజేశారు. కొన్ని మార్పులతో బహుశ ఈ ప్రబంధాని వెలయించారు.

కథాగతంలో రుద్రకవి చాలా మెలకువలు చూపినాడు. సురశర్మ అనే విప్రుడు భిక్షాలుకోక లక్షించాడు. ఇంటి కేతెంచిన అతిథులను "వృత్తులు మీకెంతరావటమాని, క్షుధ పోమిడుకు పడుగ"ని మరళరుకు విష్ణుప్రసాద ఫలంగా కుమారుడు జన్మించాడు. వేదాది విద్యా నిరంకుశుడౌనని లక్షణికి నిరంకుశుడనే పేరు పెట్టాడు. సకల శాస్త్రాలు నేర్చుకున్న నిరంకుశుని కి యౌవనోదయా త్పాత్పదే గుణధ్యస్యయైన కన్యనిచ్చి వివాహం చేశాడు. వాడు కాస్త వ్యామోహిలుడై చంపకగంధి యనే వేశ్యాంగన కూటమిని గోరివాడు. ఆ వేశ్యజాత ధూర్త. అది చెప్పిన కాసుకులు పది లక్షలు.

ధన వేశ్యాలంపటుడై తిరుగులూ, ఒకనాడర్ధరాత్రి ఇంటికి వచ్చిన నిరంకుశుణ్ణి తల్లి కుండబరిచింది. అలుడు ప్రాచ్య ప్రాంతమునకు తలాంకు వెళ్ళి యౌవనవిధం మున నారాత్రి గడపదలచాడు. ఎదురు గృహంలో భార్య ఈయోయిన తాంబూలం గ్రహించక పెడమొగమిడిపాడు. అక్షాలు మనసులో బాధపడింది.

చదురించే ఇల్లాలిని పల్లా పూసిదిగా కొల్లగొట్టి వేశ్యాగృహం చేరాడు. వేశ్యమాత కోన్నాళ్లకు వాణ్ణి నిరుపేదజేసి వెడల గొట్టింది. వాడు విధుల వెంబడి తిరుగతాల్ ఆరణ్యాలబట్టి తిరుగుతూ, శిలలిలాన్ని చూసి పూలు పండెం తాచేసే శివునితో జాదహాడి పండెం గెలుచుకున్నాడు. వాని మూఢభక్తికి శివుడు ప్రత్యక్షమై ఏం కావాలని కోరగా దేవవేశ్యయైన రంభతో పొందుకోరి, వరాన్ని కోరాడు. శివుడు ప్రసాదించిన రంభ భూలోకానికి రాకపోకలు సాగిస్తూ మోహపరవశురాలై ప్రవర్తించుచున్నదని నారదుడు ఇంద్రుని చెవినవేశాడు. ఇంద్రుడు రంభను రాయిగా పడియుండమని శపించాడు. బుద్ధి కౌశలంతో రంభకు విరంకుశుడు శాపవిమోచనం కలిగించాడు. ఇంద్రుని వరం పొంది రంభ భూలోకానికి రాకపోకలు సాగించి ఏర్పాటు చేసుకున్నాడు విరంకుశుడు. ఈ కథాభాగాన్ని అధారం చేసుకుని రుద్రకవి ప్రబంధ నిర్మాణం చేశాడు.

ఈ కథానాయకుడైన విరంకుశునికి సమ ఉజ్జీలుగా నిలిచే నాలుగు పాత్రలు మనకు ఆంధ్ర సాహిత్యంలో కనిపిస్తాయి. శ్రీనాథుని భీమఖండంలో గుణనిధి. శివరాతి మహాత్మ్యంలో సుకవిమాలుడు, రామలింగ ఉద్భటారాధ్య చరిత్రలో మదాలసుడు, పాండురంగ మహాత్మ్యంలో నిగమశర్మ, భాగవతంలో అజామిళుడు, పండితారాధ్య చరిత్రలో మల్లాణుడు వీరందరూ శాస్త్ర రహస్యాలు తెలుసుకొన్న విజ్ఞాన ఖనులయి నప్పటికీ తృతీయ పురుషార్థం మీదే మనసు నిలిపి ధూర్తులై సంచరించి అంత్య దశలో లవలేశమైన భక్తితో భగవన్ సాన్నిధ్యాన్ని చేర్చుకోవడం విశేషం.

రుద్రకవి రచనా వైశిష్ట్యమును తెలుపు వర్ణన చూద్దాం.

సూర్యుడనెడి కృష్ణుడు ఆకసమనెడి జారు బండమీద నెక్కి క్రిందికి జారుచుండగా సంజకెంజాయ యనెడి తమ పసిడి కోకలూడి పుడమిపై పడుచుండగా దిక్కులనెడి గోపికాంగనలు నిండారిన సిగ్గుతో తమ మోము లగపడకుండు నట్లు చీకటియనెడి పల్లదీరలను గట్టుకొనిరి. ఎంతటి రమణీయ కల్పన!

డాక్టర్ ఆర్. అనంతపద్మనాభరావు

యక్షగాన వాఙ్మయంలోనే ప్రథమ మనుకునే సుగ్రీవ విజయాన్ని రచించాడు రుద్రకవి. రామాయణంలో సుగ్రీవ విజయం రసవత్తరమైన ఘట్టం. అత్యల్ప కాలంలో పడినడిగా నడచేరీతిలో రామ లక్ష్మణులు, హనుమ, వాలి, సుగ్రీవులు, అంగదుడు, తార అను కథాపాత్రతో రుద్రకవి యక్షగానాన్ని రూపొందించాడు. అపూర్వ కల్పనాంశములేమాత్రము చేర్చక వాల్మీకి రామాయణ కథను యథాతథముగా స్వీకరించి కరుణభాసుర యక్షగాన ప్రబంధాన్ని కోవిదస్వవీయ గుణుడైన రుద్రకవి రచించాడు.

రామలక్ష్మణులు సీతను వెదకుచు పంపా సరోవర ప్రాంతములో దిరుగుచుండగా సుగ్రీవుడు ఋష్యమూకము పండి వారిని చూచి భయభ్రాంతుడై వారి వృత్తాంతము నెరిగి రమ్మని హనుమను బంపాడు. హనుమ వారి వివరాలు తెలిసి కొని వారిని వెంటగొనిపో సుగ్రీవునితో సఖ్యం చేకూర్చాడు. వాలి తనకు చేసిన భంగపాటును సుగ్రీవుడు వివరించాడు. రాముని అండ చూపుకుని సుగ్రీవుడు వాలిని యుద్ధానికి కాహ్వానించాడు. తార నివారించినా వినకుండా వాలి యుద్ధానికి వెళ్ళి సుగ్రీవుని పారిత్రోలాడు. తిరిగి రాముడు ధైర్య వచనాలు పలకగా సుగ్రీవుడు యుద్ధానికి వాలి నాహ్వానించాడు. చెట్టుచాటున దాగిన రాముడు వాలిని నిహించాడు. వివాదాస్పదమైన ఈ వాలివధ ఘట్టంపై రుద్రకవి ప్రజలనోట కొన్ని అభిప్రాయాలు పలికించాడు.

కటకటా! యేల నిష్కారణము జంపె నీ
కుటిల నకుగా నాలి కువలయేశ్వరుడు
చెవిలిల్ల గట్టు కొని చెప్పి చంపించె నీ
రవిసుతుండేద్రోహి రాముడే మెరుగు
ఎవ్వరును జంపిరీ పాపకర్ముడే
క్రొవ్విదచ్చెను తార కొడుకు పట్టపగన్
దశరథాత్మజా తోడ తగునె వైరము హస్తి
మశకాంతరము వెర్రిమర్కటముగాక
మనకేమిటికి వాలి యిసి తయూజుడు మేలు

జనులు పాలిటివాడు శాంతవర్తనుడు
అని సుగ్రీవ పట్టాభిషేక సమయంలో పురజనులు పరిపరివిధాల తలపోశారట. ఇవి కవి వాక్యాలే.

రుద్రకవి మరొక రచన జనార్దనాష్టకం! కందుకూరిలో వెలసిన జనార్దనుని స్తుతిస్తూ కవి ఈ అష్టకాన్ని రచించాడు. మిత్రకోకిల వృత్త లక్షణము గల దేశి చందస్సులోగల ఈ అష్టకాన్ని ఆంధ్ర పీఠికతో, భావుత్రి వర్ణ చిత్రాలతో శ్రీ వి. ఎ. కె. రంగారావు ప్రచురి చారు. "దనుజ మర్దనా! కందుకూరి జనార్దనా!" అనే మకుటంలోగల ఈ శృంగారాష్టకం తెలుగు సాహిత్యంలో నొక అపూర్వ రచన. అష్టకంలోని ఒక పద్యం చదివినాచి రుద్రకవి రచనా వైశిష్ట్యానికి పరమావాకాల్పిద్దాం.

సిరులు మించిన పసిమి బంగరు జిలుగు
దుప్పటి జాఱగా— చరణ పద్మము మీద
దేహము చంద్రకాంతులు దేరగా—మురువు
చూపగ పట్టినావో మోహనాకృతి సిరగా—
గరుడవాహన! దనుజమర్దన! కందుకూరి
జనార్దనా! ★